ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలి

మల్కాజిగిరి, మార్చి 26: ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మల్కాజిగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ సూచించారు. మంగళవారం మల్కాజిగిరి సర్కిల్ వాజ్‌పేయినగర్‌లోని డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు జాతీయ సేవా విభాగం, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.అనంతరం నేరేడ్‌మెట్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శివశంకర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనదారులకు చాలనాలు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో ఆఫీసర్ సాంబశివరావు, బలరామరావు, నోడల్ ఆఫీసర్ ఐషయ్య, డాక్టర్ రమేశ్, డాక్టర్ జగన్, మల్లిక, డాక్టర్ రవీందర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి సర్కిల్ వాజ్‌పేయినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సిఐ శివశంకర్

ధోభీఘాట్ సమస్యను పరిష్కరిస్తా:ఎమ్మెల్యే

మల్కాజిగిరి, మార్చి 26: ధోభీఘాట్ సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం గౌతంనగర్ డివిజన్ జ్యోతి నగర్‌లోని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిరి లక్ష్మారెడ్డితో కలిసి పాదయాత్ర చేసి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధోభీఘాట్‌లోని తెలంగాణ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో మౌలాలి డివిజన్ హనుమాన్ నగర్‌కు చెందిన స్వరేపరాణి అనారోగ్యంతో ప్రైవేటు దవాఖానలో చికిత్స కోసం దరఖాస్తు చేసుకోగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.50వేల పత్రాలను వారికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వసం చేయడంతో తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు.

జ్యోతినగర్‌లోని ధోభీఘాట్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

తిరిగి విగ్రహాన్ని ప్రతిష్ఠించడంవల్ల తెలంగాణ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ తరతరాలుగా మనకు ఆదర్శమని అన్నారు. ధోభీఘాట్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఓపెన్ నాలాలోని పూడికను తీయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీతరాము యాదవ్, జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేష్, జేఏసీ వెంకన్న, రాముయాదవ్, మల్లేష్ యాదవ్, నర్సింగరావు, పరమేష్, రజక సంఘం నాయకులు సత్యనారాయణ, కాసర్ల నాగరాజు, యాదగిరి, కిరణ్, శ్రీకాంత్, తిరుపతి, లక్ష్మణ్, శంకర్, పెద్దలు, సతీష్, ప్రవీణ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

'రాగిడి'కి మద్దతుగా ప్రచారం



నాచారం ప్రచారంలో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్, రాగిడి రజని, డా.మౌనిక

ఉప్పల్, మార్చి 26: మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా లక్ష్మారెడ్డి సతీమణి రజని, కుమార్తె డా.మౌనిక మంగళవారం నాచారంలో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం మహిళలు విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.

కాంగ్రెస్‌పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలకు తెలియజేయాలన్నారు. సమష్టిగా శ్రమించి, రాగిడి లక్ష్మారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅంజలి, ప్రీతిరెడ్డి, బాలమణి, ఆదిలక్ష్మి, సువర్ణ, కామేశ్వరీ, లక్ష్మి, సుజాత, జయమ్మ, భారతమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

మూసీ ట్రీట్‌మెంట్‌తో రైతులకు లాభం

- రైతు సహకార సంఘానికి నాబార్డు రుణాలు వచ్చేలా కృషి చేస్తా..
- సమావేశంలో జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

రైతు సేవా సహకార సంఘం సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి.

ఘట్‌కేసర్, మార్చి 27: మూసీ నది నీటి ట్రీట్‌మెంట్‌తో ఈప్రాంత రైతులకు లాభం చేకూరుతుందని జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం అర్ధసంవత్సర సర్వసభ్య సమావేశం మంగళవారం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన ఘట్‌కేసర్‌లో జరిగింది. ఈ సమావేశానికి జడ్పీ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం చేపట్టనున్న మూసీనీటి ట్రీట్‌మెంట్‌తో ఘట్‌కేసర్,ప్రతాపసింగారం, పీర్జాదిగూడ, పర్వతాపురం, కాచివానిసింగారం, ముత్తెవలిగూడ,కొర్రెముల,ఏదులాబాద్,తదితర ప్రాంతాల రైతులకు మంచినీటితో పంటలు పండించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటి వరకు ఇక్కడి రైతులు మూసీ నీటితో సరైన పంటలు పండించలేక తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఇక ముందు ఇక్కడి రైతులకు ఆ సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు.ఘట్‌కేసర్ రైతు సొసైటీ నాబార్డు రుణాలు తీసుకొని లాభాలు గడించాలని జడ్పీ చైర్మన్ సూచించారు.సొసైటీకి నాబార్డు రుణాలు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే సొసైటీ కార్యాలయానికి వెళ్లి అధికారులను,చైర్మన్,డైరెక్టర్లను కలిసి పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు. అంతకు ముందు రైతులు అడిగిన సమస్యలకు అధికారులు తెలిపిన సమాధానాలకు తృప్తి చెందని రైతులు ఆందోళనకు దిగారు. దీంతో సమావేశంలో కొంత గందరగోళం ఏర్పడింది అనంతరం అధికారులు,చైర్మన్,పాలక వర్గ సభ్యుల సర్ధిచెప్పడంతో రైతు శాంతించారు. ఈ సమావేశంలో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ బి.అనంతరెడ్డి, డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి,జి.పోచిరెడ్డి, బి.ప్రవంతి,సీహెచ్‌ధర్మారెడ్డి,కె.ఉదయ్‌కమార్‌రెడ్డి,జి.వెంకటేశ్, జె.రమేశ్,జి.బాల్‌రాజు,లక్ష్మమ్మ,రామకృష్ణారెడ్డి,యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ కల్యాణ్ వర్మ,సొసైటీ మేనేజర్ కరుణాకర్,యూబీఐ మేనేజర్ వివేక్,రైతులు,సభ్యులు పాల్గొన్నారు.

యాప్రాల్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 26 (నమస్తే తెలంగాణ): యాప్రాల్‌లోని డీబీఆర్ రెసిడెన్సీ కాలనీలో అనుమతి లేకుండా కొనసాగిస్తున్న క్రీడా ప్రాంగణాలను మున్సిపల్ అధికారులు మంగళవారం కూల్చివేశారు. నివాస సముదాయాల మధ్య వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించకూడదన్న నిబంధనలు ఉండగా, కొందరు ఖాళీగా ఉన్న ప్లాట్లలో అక్రమంగా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. క్యూబాలజీ, ఎన్‌కే టెన్నిస్, స్వెట్ బాక్స్ జిమ్, ప్రోకిక్ ఫుట్‌బాల్ గ్రౌండ్ పేరిట క్రీడా ప్రాంగణాలు ఏర్పడగా, మరో చోట ఒకరు మమతా ఏజెన్సీస్ పేరిట భారీ గోదాము నిర్మించారు. వీటిపై కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు ఇటీవల ముఖ్యమంత్రికి, ఆ తరువాత జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే స్పందించిన అధికారులు అక్రమ కార్యకలాపాలు కొనసాగిస్తున్న వారికి గత నెలలో నోటీసులు ఇచ్చారు.

ఈనెల 5వ తేదీలోగా ఆ నిర్మాణాలను తొలగించాలని హెచ్చరించారు. ఆయా ప్రాంగణాల యజమానులు స్పందించకపోవడంతో అధికారులు బుధవారం యంత్ర సామగ్రితో వచ్చి క్యూబాలజీ, ఎన్‌కే టెన్నిస్ అకాడమీని కూల్చివేశారు. మిగిలిన అక్రమ నిర్మాణాలను కూడా తొలగించి, కాలనీలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని డీబీఆర్ కాలనీ అధ్యక్ష,కార్యదర్శులు ప్రతాప్‌రెడ్డి, రామ్‌రెడ్డి అధికారులకు విజ్ఞప్తిచేశారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేయిస్తున్న అధికారులు

బీఆర్ఎస్ సమావేశానికి తరలిరావాలి

మేడ్చల్/శామీర్‌పేట, మార్చి 26 : జూబ్లీహిల్స్‌లోని తెలంగాణభవన్‌లో బుధవారం జరిగే బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి మండల పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తరలిరావాలని బీఆర్ఎస్ మేడ్చల్, శామీర్‌పేట మండలాల అధ్యక్షులు దయానంద్‌యాదవ్, సుదర్శన్ వేర్వేరు ప్రకటనల్లో కోరారు. సమావేశం ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని తెలిపారు.

లక్ష్మాపూర్‌లో డీపీవో పర్యటన

శామీర్‌పేట, మార్చి 26: జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య మంగళవారం మూడుచింతపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మొదట పంచాయతీ కార్యాలయానికి చేరుకొని, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

సీపీఐ సభ్యత్వ నమోదు షురూ..

బోడుప్పల్, మార్చి26: కార్మికుల హక్కుల సాధనకు చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై సీపీఐ పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛంధంగా తీసుకుంటున్నారని మేడిపలి మండల సీపీఐ కార్యదర్శి రచ్చకిషన్ అన్నారు. మంగళవారం బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధి హేమానగర్ కాలనీలో సీపీఐ సభ్యత్వ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. వివిధ ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, అసంఘటిత కార్మికుల హక్కుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రాజీలేని పోరాటం చేస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రమేశ్, నాగరాజు, అనిత, కవిత, యాదమ్మ, అండాలు, మల్లమ్మ, అంజమ్మ, మమత,మంజుల, యాదయ్య. స్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

రజాకార్ సినిమాను ప్రతి ఒక్కరూ చూడాలి

కీసర, మార్చి 26: రజాకార్ సినిమాను ప్రతి ఒక్కరూ చూడాలని బీజేపీ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాధవిలత సూచించారు. కీసరలోని వెంకటసాయి థియేటర్‌లో సాయంత్రం షోకు సంబంధించి కీసరలోని కొందరికి సినిమా టిక్కెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రజాకారుల కాలం నాటి దృశ్యాలను ఈ సినిమాల్లో చక్కగా చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు దేశం మల్లేశ్‌గౌడ్, నేతలు నల్ల వెంకట్‌రెడ్డి, మల్యాల పెద్దులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్నులు చెల్లించకుంటే చర్యలు :డీసీ

పన్నుల చెల్లింపులపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఉప్పల్, మార్చి 26: ఆస్తిపన్నులు చెల్లించని వారిపై చర్యలు తీసుకుంటామని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు హెచ్చరించారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలో బకాయిలు చెల్లించని పన్నుదారులు మార్చి 31లోగా పన్నులు చెల్లించాలన్నారు. పన్నులు చెల్లించని వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈమేరకు ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆస్తిపన్నుల చెల్లింపుపై అవగాహన కల్పిస్తూ, పన్నులు చెల్లించనివారికి నోటీసులు అందజేశారు. పన్నులు చెల్లించని వారికి జరిమానాలు ఉంటాయని తెలిపారు. ఉప్పల్ ప్రధాన రహదారిలో ట్యాక్స్‌లు చెల్లించని వారి వ్యాపార సముదాయాలను తనిఖీ చేశారు. గడువులోగా చెల్లించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈటలకు మద్దతుకు ప్రచారం

చర్లపల్లి, మార్చి 26 : చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీనగర్‌లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్న ఆయన సతీమణి జమున, నాయకురాలు నాగమణి, చంద్రకళ, జ్యోతిరెడ్డి, కల్పన, నర్సింగ్‌రావు, నాధం, లక్ష్మణ్‌గౌడ్, వెంకటేశ్వర్లు, హరినాయక్ తదితరులు

16మంది బైండోవర్

బంజారాహిల్స్,మార్చి 26: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని శాంతిభద్రతలకు విఘాతం కల్పించేవారు, గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులతో పాటు ఎక్సైజ్ కేసుల్లో నిందితులుగా ఉన్న 16మందిని ఫిలింనగర్ పోలీసులు బైండోవర్ చేశారు. మంగళవారం వారికి కౌన్సెలింగ్ చేసిన ఫిలింనగర్ ఇన్‌స్పెక్టర్ మేకల శ్రీనివాసులు ఎన్నికల సందర్భంగా ఎలాంటి నేరాలకు పాల్పడినా తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. వీరందరినీ ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఆలయంలో హుండీని లెక్కిస్తున్న భక్తులు

బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు

మల్కాజిగిరి, మార్చి 26: శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీని అధికారుల సమక్షంలో లెక్కించారు. మంగళవారం హుండీ లెక్కింపులో రూ.1,64,52 కానుకలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజ సంజయ్ గోపాల్ సైంచార్, ఈఓ వీరేశం, భక్తులు సురేందర్ రెడ్డి, బీవీ రాంచందర్‌రావు, శివరామ కృష్ణ, రామరావు, మూర్తి, వసంత, నిర్మల, కవిత, రోహిత్, లావణ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలి:కార్పొరేటర్

చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కలిసిన పారిశుధ్య కార్మికులు

చర్లపల్లి, మార్చి 26: డివిజన్ పరిధిలో పారిశుధ్య పనులను వేగవంతం చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీలలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి స్వచ్ఛ డివిజన్‌గా తీర్చిదిదడంలో కార్మికులు భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని రెడ్డినగర్, భగవాన్ కాలనీ తదితర ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలను మంగళవారం కాలనీవాసులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో తాగునీటి సరఫరాలో హెచ్చుతగ్గులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, ముఖ్యంగా భగవాన్ కాలనీలో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ఏఈ రోహిత్ ఆధ్వర్యంలో పనులు చేపట్టారని, దీంతో రెండు రోజుల పాటు తాగునీటి సమస్యలు తలెత్తనున్నాయని ఆమె తెలిపారు. అదేవిధంగా డివిజన్ పరిధిలోని బోర్లను మరమ్మతులు చేపట్టనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

ఆకట్టుకున్న 'స్నేహమేరా శాశ్వతం' నాటిక ప్రదర్శన

మల్లాపూర్, మార్చి 26 : రాష్ట్ర ప్రభుత్వ చలన చిత్ర టి.వి నాటక రంగ అభివృద్ధి సంస్థ సౌజన్యంతో శారద ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్ స్వాగత్ యూత్ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం ' స్నేహమేరా శాశ్వతం' నాటిక ప్రదర్శన నిర్వహించారు. నట చంద్రిక, ఉత్తమ రంగస్థల నటి జి. మనుప్రియ (ప్రధాన కార్యదర్శి) రచన, దర్శకత్వం వహించిన ఈ నాటిక ప్రదర్శనలో నటీనటులు ఎంతో చక్కగా నటించి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా లంకా లక్ష్మీనారాయణ, రక్త కన్నీరు నాగభూషణం,బళ్లారి రాఘవ అవార్డు గ్రహిత, మాడుగుల కృష్ణమోహన్, నట వర్గం వి. రాము, జి. మనుప్రియ, అకెళ్ల గోపాలకృష్ణ, కుమార్, దుర్గయ్య, రమేష్‌గౌడ్, బాలు పాల్గొన్నారు.

నాటిక ప్రదర్శనలో ఓ సన్నివేశం

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 26: జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లో మంగళవారం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తాగునీటి సరఫరాకు సంబంధించి ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని గ్రామ,మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో వరికోతలను అనుసరించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు షెడ్యూల్ రూపొందించాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, తాగునీటి సరఫరాపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజేందర్‌రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్

సాంబశివుడి ఆశయాలను కొనసాగిద్దాం..

సాంబశివుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన యాకయ్య కురుమ

జవహర్‌నగర్, మార్చి 27: పేదల అభ్యున్నతికోసం ఎనలేని కృషి చేసిన సాంబశివుడు ఆశయాలను కొనసాగిద్దామని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి మంగ యాకయ్య కురుమ అన్నారు. కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి మంగ యాకయ్య ఆధ్వర్యంలో జవహర్‌నగర్ కార్పొరేషన్ ప్రగతినగర్‌లో సాంబశివుడి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మంగ యాకయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియశీలక పాత్ర పోషించిన సాంబశివుడి అడుగుజాడల్లో యువత పయణించాలని అన్నారు. సాంబశివుడి విగ్రహాన్ని ప్రభుత్వం ట్యాంక్‌బండ్‌పై పెట్టాలని, పాఠ్యపుస్తకాల్లో ఆయన చరిత్రను పొందుపరచాలని కోరారు. అనంతరం సాంబశివుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో కుమార్‌యాదవ్, నరేందర్, తిరుపతి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎంఎల్ ఆర్ఐటీలో జియోగ్రాఫికల్ ఇండికేషన్ మహోత్సవం ప్రారంభం

జీఐ మహోత్సవ్ ప్రారంభోత్సవంలో మర్రిలక్ష్మణ్‌రెడ్డి , తదితరులు

దుండిగల్, మార్చి 26 : దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్ఆర్ఐటీ) కళాశాలలో మూడు రోజుల పాటు జరగనున్న జియోగ్రాఫికల్ ఇండికేషన్(జీఐ)మహోత్సవం మంగళవారం ప్రారంభమైంది. కళాశాలకు చెందిన ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకలను కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ట్రెజరర్ మర్రి మమతా రెడ్డి, డైరెక్టర్ మర్రి అనుశ్రేయారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు లు ప్రారంభించారు. భారత ప్రభుత్వ చిన్న, మాధ్యమిక పరిశ్రమల శాఖ(ఎంఎస్ఎంఈ) వారు జియోగ్రాఫికల్ ఇండికేషన్ వస్తువులు, ఉత్పత్తులను ప్రోత్సహించాలని తీసు కున్న నిర్ణయానికి అనుగుణంగా ఎంఎల్ఆర్ ఐటీ కళాశాలలో మూడు రోజులపాటు 58 స్టాల్స్‌లో పలు రకాల జియోగ్రాఫికల్ ఇండికేషన్ వస్తువులు ఉత్పత్తులను ప్రదర్శిస్తారన్నారు. ప్రధానంగా ఇందులో తెలంగాణ స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ (టీఎస్‌సీవో), కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, పోచంపల్లి, బెనారస్ చీరెలు, నిర్మల్, కొండపల్లి బొమ్మలు, చేర్యాల పెయింటింగ్స్, మహాబలిపురం స్టోన్ కార్వింగ్స్, హైదరాబాదీ బిర్యానీ, అరకు అరాబిక కాఫీ, తదితర ప్రతిష్టాత్మమైన స్టాల్స్ ఉంటాయన్నారు. కాగా.. తమ కళాశాల వేదికగా ఎంఎస్ ఎంఈ జియోగ్రాఫికల్ ఇండికేషన్ మహోత్సవం నిర్వహించడం పట్ల ఎంఎల్ఆర్ఐటీ కళాశాల ఫౌండర్ సెక్రటరీ, మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశా రు. అంతకు ముందు కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో కళాశాల ఐపీఎఫ్‌సీ హెడ్ సురేశ్, బోల్డ్‌నైట్ వ్యవస్థాపకులు నవీన్‌కుమార్, సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎంత్రప్రెన్యూర్‌షిప్ ఇన్‌చార్జి డా.వై.బలరాం, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యం

ఆంజనేయులు కుటుంబానికి ఆర్థికసాయం చేస్తున్న వెంకటేశ్ ముదిరాజ్

కీసర, మార్చి 26: నిరుపేద కుటుంబాలకు అండగా ఉండి ఆదుకోవడమే లక్ష్యమని మండల బీఆర్ఎస్ నాయకులు నాయకపు వెంకటేశ్ ముదిరాజ్ అన్నారు. కీసరలో రామలింగంపల్లి ఆంజనేయులు ఇటీవల మృతిచెందాడు. ఆయన కుటుంబీకులను మంగళవారం వెంకటేశ్ ముదిరాజ్ పరామర్శించి వారికి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 26 : ఓ వస్త్ర దుకాణం షెట్టర్‌కు మరమ్మతులు చేస్తుండంగా విద్యుత్ షాక్‌కు గురైన ఓ కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చో టు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్‌కు చెందిన పవన్ (35) కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులోని ఐరిష్ వస్త్ర దుకాణంలో షెట్టర్‌కు మరమ్మతు పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఇనుప కడ్డీల పైకిఎక్కి పనులు చేస్తుండగా ప్రమాదశాత్తు విద్యుత్ తీగలకు తగిలి షాక్‌కు గురై కిందపడ్డాడు. వెంటనే అతడిని వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యభిచార గృహంపై దాడి

మాదాపూర్, మార్చి 26: వ్యభిచార గృహంపై దాడి చేసిన పోలీసు లు గెస్ట్ హౌస్ సూపర్‌వైజర్‌తో పా టు ఇద్దరు విటులను అరెస్ట్ చేశా రు. ఈ సంఘటన మంగళవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ తెలిపిన వివరాల ప్రకారం ... మాదాపూర్‌లోని కాకతీయ హిల్స్ రోడ్డు నంబర్1లో ఉన్న గెస్ట్ హౌస్‌లో వ్యభిచారం చేస్తున్న ట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు ఆ గెస్ట్ హౌస్‌పై దా డి చేశారు. బిహార్‌కు చెందిన గెస్ట్ హౌస్ సూపర్‌వైజర్ పల్లు పాశ్వాన్‌తోపాటు బిహార్‌కు చెందిన ఇద్దరు విటులను అదుపులోకి తీసుకొని ఇద్దరు బాధిత మహిళలను రక్షించారు. ఇదిలా ఉండగా మరో నిర్వాహకురాలు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి రూ. 56 వేల నగదు, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

జేఎన్‌టీయూహెచ్‌లో నేడు